E-KABURU E-PAPER

# ఈ-కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

@ekaburu.com

(తేదీ) 03 -06-2025 (వారం) మంగళవారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com



వరుస ఎన్‌కౌంటర్ల ఎఫెక్ట్.. లొంగిపోయిన 16 మంది మావోయిస్టులు » 3లో



భాగస్వామ్యాలకు ఎయిరిండియా ఎప్పుడూ సిద్ధమే! » 4లో

కోహ్లీ కోసం టైటిల్ సాధించేందుకు ప్రయత్నిస్తాం ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటీదార్ » 6లో



రజనీకాంత్ ఒడిలో బాలుడు.. ఏడేళ్ల నాటి స్టోరీ, అతను ఇప్పుడేం చేస్తున్నాడు..? » 5లో



అనుష్క శర్మతో డేటింగ్‌లో ఉన్నప్పుడు ఒత్తిడికి గురయ్యా!: విరాట్ కోహ్లీ » 5లో







## ప్రజల ఆకాంక్షలే అజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం

**సన్న బియ్యం ఓ ట్రెండ్ సెట్టర్.. పెట్టుబడులకు గమ్యస్థానంగా రాష్ట్రం.. తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యమంత్రి ప్రసంగం , పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన సీఎం , ముఖ్యఅతిథిగా హాజరైన జపాన్ కితాక్యూషు నగర మేయర్ టకేచి కవులు, కళాకారులకు రూ.కోటి చొప్పున పురస్కారం**

హైదరాబాద్‌లోని గన్‌పార్కులో స్మారకవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- పదేళ్లలో ట్రిలియన్ ఎకానమీ.. 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ: రేవంత్
- ఆ దిశగా ప్రణాళికలకు రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన
- ప్రజా ఆలోచనలే ఆచరణగా ప్రజా ప్రభుత్వం ముందుకు..
- పదేళ్లలో నాశనమైన వ్యవస్థలన్నింటినీ చక్కదిద్దుతున్నాం
- అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

తరువాయి 2లో

ఈ కబురు, హైదరాబాద్: స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ల ఎకానమీగా తీర్చిదిద్దడంలో తెలంగాణ అగ్రభాగాన నిలువనుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ రైజింగ్-2047 నినాదంతో పదేళ్లలో రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్ది, 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. దేశంలోనే గాక ప్రపంచంలోనే తెలంగాణను నంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలిపారు. పారదర్శక పాలనతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించే ప్రయత్నంలో ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జపాన్‌లోని కితాక్యూషూ నగర మేయర్ కజుహిసా టకేచి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం సీఎం ప్రసంగించారు. రాష్ట్ర ప్రజల కలలను సాకారం చేసిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతికి చేస్తున్న కృషిని, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..

## యువతకు నైపుణ్యకల్పనే లక్ష్యం



**తెలంగాణ యువతకు నైపుణ్యం కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యమిచ్చామని వివరించారు.**

**మూసీనది పునరుజ్జీవానికి ప్రాధాన్యం కితాక్యూషూ బృందంతో ఒప్పందం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి కాలుష్య రహిత పట్టణాల ఆవిష్కరణకు ఇది పునాది అని వ్యాఖ్య**

ఈ కబురు, హైదరాబాద్: తెలంగాణ యువతకు నైపుణ్యం కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యమిచ్చామని వివరించారు. జపాన్‌లోని కితాక్యూషూ నగర మేయర్ కజుహిసా టకేచీ ప్రతినిధి బృందం సభ్యులతో సోమవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి బృందం సభ్యులు భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్రం.. కితాక్యూషూ నగరాల మధ్య పలు అంశాలకు సంబంధించి పరస్పర సహకార ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా జపాన్ ప్రజలు శుభసూచకంగా భావించే ప్రతిమపై సీఎం రేవంత్‌రెడ్డి, కితాక్యూషూ నగర మేయర్ కజుహిసా టకేచీ సంతకాలు చేశారు. దాన్ని కజుహిసా టకేచీ.. రేవంత్‌కు అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అన్ని రకాల వనరులను సద్వినియోగం చేసుకుంటూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రపంచంలోని వివిధ దేశాలతో భాగస్వామ్యం ఏర్పరచుకోవడం ద్వారా రాష్ట్రం మరింత పురోగతి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తరువాయి 2లో

## ఈ నెల 4న కేంద్ర మంత్రివర్గ సమావేశం



**జూన్ 4న కేంద్ర కేబినెట్ భేటీ.. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఫస్ట్ టైమ్ మంత్రివర్గ సమావేశం**

ఈ కబురు,న్యూఢిల్లీ: కేంద్ర కేబినెట్ భేటీకి ముహూర్తం ఫిక్స్ అయ్యింది. 2025, జూన్ 4వ తేదీ సాయంత్రం 4.30 గంటలకు కేంద్ర మంత్రి మండలి సమావేశం కానున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ప్రధాని మోడీ అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుంది. పహల్గాం టెర్రరిస్ట్ ఎటాక్‌కు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్ సిందూర్ తర్వాత కేంద్ర మంత్రి మండలి భేటీ కావడం ఇదే తొలిసారి. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది.

ఆపరేషన్ సిందూర్‌లో భారత యుద్ధ విమానాలు ఎన్ని కూలిపోయాయో చెప్పాలని ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ కు సంబంధించి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశాన్ని తప్పుదారి పట్టిస్తోందని.. దీనిపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ బలంగా డిమాండ్ చేస్తోంది. తన వల్లే పాక్, భారత్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందంటూ అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ పదే పదే చెబుతుంటే.. దీనిపై ప్రధాని మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారో సమాధానం చెప్పాలని నిలదీస్తున్నారు.

తరువాయి 2లో

## తెలంగాణ రాజ్‌భవన్‌లో తేనీటి విందు.. హాజరైన సీఎం రేవంత్, మిస్‌వరల్డ్ సుచాత



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఏర్పాటు చేశారు.

» 2లో

## నోటీస్ కాదు.. నన్ను సస్పెండ్ చేయండి ఎమ్మెల్యే రాజాసింగ్

» 2లో



ఈ కబురు,హైదరాబాద్: ఇటీవల కాలంలో బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై పెదవి విరుస్తూ వస్తున్న గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్.. మరోసారి తన అసంతృప్తి వెళ్లగక్కారు. ప్రధానంగా నిన్న(ఆదివారం) బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన వర్క్ షాపుకు రాజాసింగ్ దూరంగా ఉన్నారు. పలువురు నేతలు ఈ వర్క్ షాపుకు దూరం కాగా, అందులో రాజాసింగ్ కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో రాజాసింగ్‌కు పార్టీ అధిష్టానం నోటీసులు ఇవ్వబోతుందనే వార్త మీడియాలో చక్కర్లు కొడుతోంది.

## తెలంగాణ పురోగమిస్తోంది







**రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణకు ఆర్థికంగా, సాంకేతికంగా పురోగమించే స్వభావం ఉందని 'ఎక్స్'లో పేర్కొన్నారు.**

ఈ కబురు,దిల్లీ: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణకు ఆర్థికంగా, సాంకేతికంగా పురోగమించే స్వభావం ఉందని 'ఎక్స్'లో పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నట్లు ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్ తెలిపారు.

దేశ ప్రగతిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు చెబుతూ.. గత దశాబ్ద కాలంలో కేంద్రం తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఎన్నో చర్యలు తీసుకుందని తెలిపారు.

తరువాయి 2లో



భారత విమాన యాన రంగంలో పెట్టుబడులకు అద్భుత అవకాశాలు: ప్రధాని మోదీ » 2లో

## కాళేశ్వరంపై విచారణకు గడువు కోరడం వెనుక కేసీఆర్ భారీ వ్యూహం?




ఈ కబురు : తెలంగాణ రాజకీయాల్లో ఉత్కంఠ రేపుతున్న మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసుల వ్యవహారంలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట కేసీఆర్ విచారణకు హాజరుకావాల్సిన తేదీ మారింది. తాను జూన్ 5న విచారణకు హాజరు కాలేనని, ఆ రోజుకు బదులుగా జూన్ 11న తప్పక హాజరవుతానంటూ తాజాగా కేసీఆర్ కమిషన్‌కు సమాచారం అందజేశారు. ఆయన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న కమిషన్ అందుకు అంగీకరించింది. అయితే ఈ నెల 6న మాజీ మంత్రి ఈటల రాజేందర్, 9న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సైతం విచారణకు హాజరు కావాల్సి ఉండగా యథావిధిగా విచారణను ఎదుర్కొంటారా? లేక వీరు కూడా గడువు కోరుతారా? అనేది ఆసక్తిగా మారింది. ఒకవేళ వీరిద్దరూ హాజరైతే చివరగా కేసీఆర్ కమిషన్ ముందుకు రానున్నారు.

**ఆ ఇద్దరి తర్వాత వెళ్లాలనా?!..**

విచారణకు మరింత సమయం కావాలని కేసీఆర్ కోరడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిగా మారింది. నోటీసులు అందిన తర్వాత కేసీఆర్‌తో హరీశ్‌రావు వరుసగా భేటీలు కావడంపాటు విచారణకు హాజరవుతామనే మెసేజ్ ఇచ్చారు. కాళేశ్వరానికి సంబంధించి అన్ని వివరాలు పీసీ ఘోష్ ఎదుట ఉంచుతారని, ఇదే సమయంలో తమపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించేలా కాళేశ్వరం ప్రాజెక్టు విశిష్టతను చాటిచెప్పేలా హరీశ్‌రావు చేత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సైతం ఇప్పించబోతున్నారనే ప్రచారం జరిగింది. ఇంతలో చివరి నిమిషంలో కేసీఆర్ తన మనసు మార్చుకోవడం వెనుక పక్కా వ్యూహం ఉందనే వాదన ఒకటి తెరపైకి వస్తోంది. తొలుత ఫిక్స్ చేసిన షెడ్యూల్ ప్రకారం ముందు కేసీఆర్ విచారణకు హాజరుకావాల్సి ఉంటే ఆ తర్వాత ఈటల, హరీశ్ విచారణ ఎదుర్కోవాల్సి ఉంది. తొలుత తాను వెళ్లడం కంటే ముందు హరీశ్‌రావును విచారణకు పంపడం ద్వారా కమిషన్ విచారణ శైలి, ఏయే అంశాలపై దృష్టి పెట్టిందనేది ముందుగానే ఓ అంచనాకు రావచ్చనే వ్యూహంలో భాగంగానే గడువు కోరారా? అనే టాక్ వినిపిస్తోంది. మరోవైపు గతంలో విద్యుత్ కమిషన్ విషయంలో లేఖ ద్వారా తన అభిప్రాయాలను పంచుకున్నట్లు పీసీ ఘోష్ కమిషన్ విచారణను సైతం లేఖతోనే సరిపెట్టే ప్రయత్నమేమైనా చేస్తారా? అనేది వేచిచూడాలి.

తరువాయి 2లో

ఐఐటీ జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో టాపర్స్ వీరే.. »3లో



మొదటి పేజీ తరువాయి

## తెలంగాణ రాజ్‌భవన్‌లో తేనీటి విందు.. హాజరైన సీఎం రేవంత్, మిస్‌వరల్డ్ సుచాత



ఈ కబురు,హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఏర్పాటు చేశారు. ఈ విందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, సీఎస్, డీజీపీ, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, నిర్మాత దిల్‌రాజు దంపతులు హాజరయ్యారు. వీరితోపాటు తాజాగా మిస్‌వరల్డ్‌గా ఎంపికైన థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత, మొదటి రన్నరప్ హాసెట్ డెరెజే(ఇథియోపియా), రెండో రన్నరప్ మయా క్లైడా(పోలాండ్), మూడో రన్నరప్ ఆరేలి జోచిమ్(మార్టినిక్) కూడా గవర్నర్ తేనీటి విందులో పాల్గొన్నారు. రాజ్‌భవన్‌ను సందర్శించి.. గవర్నర్‌ను కలిశారు. మిస్ వరల్డ్ కిరీటం గెలిచిన సుచాతను గవర్నర్ సన్మానించారు.

ఈ సందర్భంగా ప్రపంచ సుందరీమణులతో గవర్నర్ ముచ్చటించారు.. "తెలంగాణ ప్రాంతాలు వికసిత్ భారత్‌ను సూచిస్తాయి. మీరు వెళ్లాక తెలంగాణ గురించి చెప్పడానికి చాలా విషయాలుంటాయి"అని అన్నారు. తెలంగాణ ఆతిథ్యంపై మిస్‌వరల్డ్ సుచాత స్పందిస్తూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు బాగున్నాయన్నారు. తెలంగాణ ఎప్పటికీ తన మనసులో నిలిచిపోతుందని చెప్పారు.

మొదటి పేజీ తరువాయి

## నోటీస్ కాదు.. నన్ను సస్పెండ్ చేయండి: ఎమ్మెల్యే రాజాసింగ్



ప్రధానంగా దీనిపై స్పందించిన రాజాసింగ్.. 'మీడియాలో ఒక వార్త నడుస్తుంది, రాజాసింగ్‌కు నోటీస్ ఇవ్వడానికి పార్టీ ప్లాన్ చేస్తోందనే చర్చ తెరపైకి వచ్చింది. ఒకవేళ అదే నిజమైతే నోటీస్ కాదు.. ఏకంగా నన్ను సస్పెండ్ చేయండి' అంటూ రాజాసింగ్ సంచలన ప్రకటన చేశారు. అదే సమయంలో కొన్ని అనుచిత వ్యాఖ్యలు కూడా చేశారు రాజాసింగ్. ఒకవేళ నన్ను సస్పెండ్ చేస్తే అప్పుడు అందరి జాతకం బయటపెడతా. ఎవరి వల్ల పార్టీకి నష్టం జరిగింది అనే నిజం చెప్పి అందరి జాతకం ప్రజలు ముందు పెడతా' అని రాజాసింగ్ పేర్కొన్నారు.

ఇదిలా ఉంచితే, గత కొంతకాలంగా బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై రాజాసింగ్ గుర్రుగా ఉన్నారు. పార్టీకి అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్.. రాజాసింగ్ వద్దకు వెళ్లి రాజీ చేసే యత్నం చేశారు. పార్టీ అభివృద్ధి కలిసి నడవాలని రాజాసింగ్‌కు సూచించారు. ఆ సమయంలో బండి సంజయ్‌తో జరిగిన సఫలం అయినట్లు కనిపించినా తాజా ఎపిసోడ్‌తో రాజాసింగ్ మళ్లీ వార్తల్లోకి వచ్చారు. బీజేపీ రాష్ట్ర నాయకత్వంతో అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమైనట్లు ఆయన తాజా వ్యాఖ్యల్ని బట్టి తెలుస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

మొదటి పేజీ తరువాయి

## ప్రజల ఆకాంక్షలే అజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం







ఈ కబురు, హైదరాబాద్: స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ల ఎకానమీగా తీర్చిదిద్దడంలో తెలంగాణ అగ్రభాగాన నిలువనుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ రైజింగ్-2047 నినాదంతో పదేళ్లలో రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్ది, 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. దేశంలోనే గాక ప్రపంచంలోనే తెలంగాణను నంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలిపారు. పారదర్శక పాలనతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించే ప్రయత్నంలో ప్రజలు కలిసిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జపాన్‌లోని కితాక్యూషూ నగర మేయర్ కజుహిసా టకేచి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం సీఎం ప్రసంగించారు. రాష్ట్ర ప్రజల కలలను సాకారం చేసిన సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతికి చేస్తున్న కృషిని, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..

**అన్ని వ్యవస్థలనూ చక్కదిద్దుతున్నాం..**

'రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. కట్టు బానిసత్వాన్ని తెలంగాణ సమాజం సహించదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. మేము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఆ వ్యవస్థలన్నింటినీ చక్కదిద్దుతున్నాం. ప్రజా ఆలోచనలే ఆచరణగా ముందుకు సాగుతున్నాం. నిర్లక్ష్యానికి గురైన యూనివర్సిటీలకు వీసీలను నియమించాం. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నాం. విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేసుకున్నాం. సమాచార కమిషనర్లను, లోకాయుక్త, హెచ్‌ఆర్‌సీ సభ్యులను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నాం.

**ఇందిరా మహిళా శక్తి మిషన్**

మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించే బాధ్యతను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. బస్సులకు మహిళలను యజమానులుగా మార్చే కార్యక్రమాలను చేపట్టాం. ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా ఇప్పటికే 150 బస్సులను అందజేశాం. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500కే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లులాంటి పథకాలు అమలు చేస్తున్నాం.

**రైతన్న సంక్షేమానికి పెద్దపీట**

రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. కేవలం 8 నెలల్లో 25,35,964 మందికి రూ.20,617 కోట్లు మాఫీ చేశాం. వారికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.12 వేలకు పెంచాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నాం. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి-2025 చట్టాన్ని తీసుకువచ్చాం. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నాం.

**యువతే మన భవిష్యత్తు..**

యువతే మన భవిష్యత్తు అనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే 60 వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలను అందించాం. డీఎస్సీ ప్రకటించి 10 వేల మందికి పైగా టీచర్లను నియమించాం. సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రీ స్కూల్ విధానం తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నాం. అన్నివర్గాల విద్యార్థులు ఒకేదగ్గర ఉండేందుకు వీలుగా తొలిదశలో రూ.11,600 కోట్లతో 58 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టాం.

**కులగణనతో దేశానికి ఆదర్శంగా..**

కులగణన ద్వారా దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపాం. తెలంగాణ బాటలోనే కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేపట్టేందుకు సిద్ధమైంది. ఎస్సీ ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించి చట్టబద్ధత కల్పించాం.

**నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇళ్లు**

ఇళ్లు లేని నిరుపేదలు ఇంటిని నిర్మించుకునేందుకు ఇందిరమ్మ పథకం ద్వారా రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లు నిర్మించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. పేదల ఆకలి తీర్చడమే కాదు.. వారు ఆత్మగౌరవంతో జీవించేలా సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించాం. తెలంగాణలో 3 కోట్ల మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. సంక్షేమ పథకాల చరిత్రలో సన్న బియ్యం ఒక ట్రెండ్ సెట్టర్. తెలంగాణను పెట్టుబడులకు గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. దావోస్, సింగపూర్, జపాన్ లాంటి దేశాల్లో పర్యటించి ఇప్పటివరకు రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. ఐటీ దిగ్గజాలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, హెచ్‌సీఎల్, కాగ్నిజెంట్ వంటి పెద్ద కంపెనీలు హైదరాబాద్‌లో తమ సంస్థలను విస్తరిస్తున్నాయి. తెలంగాణ రైజింగ్‌లో ఇదొక తొలి మెట్టు.

**30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ**

మూసీని పునరుజ్జీవింప చేయడంతో పాటు బాపూఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ సరోవర్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయించాం. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతున్నాం. హైదరాబాద్ నగర అభివృద్ధి లక్ష్యంగా దాదాపు రూ.18 వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాం. రూ.24 వేల కోట్లతో మెట్రో రైలు రెండో దశ విస్తరణ ప్రాజెక్టును చేపడుతున్నాం. ప్రభుత్వ ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్'కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం.

**దేశ సమగ్రత కోసం రాజకీయాలకు అతీతంగా..**

ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ సుందరి పోటీలకు ఆతిథ్యం కల్పించాం. 100కు పైగా దేశాల నుంచి పోటీల్లో పాల్గొన్నారు. వారంతా తెలంగాణ చారిత్రక కట్టడాలను, టూరిస్ట్ ప్రదేశాలను సందర్శించి తెలంగాణ చారిత్రక వైభవాన్ని 'తెలంగాణ.. జరూర్ ఆనా'అంటూ ప్రపంచం నలుదిశలా చాటారు. పహల్గాం దాడి నేపథ్యంలో మన సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడమే ఇందుకు నిదర్శనం.

**కవులు, కళాకారులకు రూ.కోటి చొప్పున పురస్కారం**

తెలంగాణ ఆవిర్భావ వేడుకలను పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఆయన కుటుంబసభ్యులు, ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ తదితరులు పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన సీఎం.. వివిధ పోలీసు దళాల గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖలకు చెందిన పోలీసులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ జరిపిన కవాతు ఆకట్టుకుంది.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జానపద కళాకారులు ప్రదర్శనలిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, తెలంగాణ ప్రజాపోరాటానికి స్ఫూర్తినిచ్చిన 9 మంది కవులు, కళాకారులకు సీఎం రేవంత్‌రెడ్డి కోటి రూపాయల చొప్పున నగదు పురస్కారం అందజేశారు. 2024 డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా 9 మందికి ఒక్కొక్కరికి కోటి రూపాయల నగదు పురస్కారం అందించనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ మేరకు పురస్కారాలను చెక్కుల రూపంలో అందించిన సీఎం.. వారి సేవలను కొనియాడారు.

**అవార్డు అందుకున్న గద్దర్ సతీమణి..**

దివంగత ప్రజాకవి గద్దర్ తరపున ఆయన సతీమణి విమల, గూడ అంజయ్య తరపున ఆయన సతీమణి హేమనళిని, బండి యాదగిరి తరపున ఆయన కుటుంబసభ్యులు నగదు పురస్కారాన్ని అందుకున్నారు. గోరటి వెంకన్న విదేశాల్లో ఉండడంతో ఆయన కుమార్తె సుప్రజ స్వీకరించారు. వీరితోపాటు అందెశ్రీ, సుద్దాల అశోక్ తేజ, జయరాజు, శిల్పి ఎక్కా యాదగిరి రావు, జర్నలిస్టు పాశం యాదగిరికి నగదు పురస్కారాలు అందజేశారు. బహు భాషా సాహితీవేత్త నలిమెల భాస్కర్‌కు కాళోజీ పురస్కారం అందించి గౌరవించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన 19 మంది పోలీస్ అధికారులకు మెడల్ ఫర్ గ్యాలంట్రీ, మరో 11 మందికి మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ అవార్డులను సీఎం రేవంత్‌రెడ్డి అందజేశారు.

మొదటి పేజీ తరువాయి

## తెలంగాణ పురోగమిస్తోంది

ఈ కబురు,ఢిల్లీ: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణకు ఆర్థికంగా, సాంకేతికంగా పురోగమించే స్వభావం ఉందని 'ఎక్స్'లో పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నట్లు ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్ తెలిపారు. దేశ ప్రగతిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు చెబుతూ..గత దశాబ్ద కాలంలో కేంద్రం తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఎన్నో చర్యలు తీసుకుందని తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా..రానున్న రోజుల్లో తెలంగాణ అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రత్యేకమైన సంస్కృతి, ఉత్సాహ భరితమైన పండుగలకు ప్రసిద్ధి చెందిన తెలంగాణ మరింత అభివృద్ధి సాధించాలని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆకాంక్షించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 3.8 కోట్ల మంది తెలంగాణ ప్రజల సామాజిక న్యాయం, ఆర్థిక సాధికారత, నిరంతర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా ఇస్తోందన్నారు. 11 ఏళ్ల క్రితం మన్మోహన్‌సింగ్, సోనియాగాంధీల నాయకత్వంలో అవతరించిన తెలంగాణ కోట్లాది మంది కలలు, ఆకాంక్షలకు కొత్త రూపమిచ్చిందని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సౌభాగ్యవంతమైన భవిష్యత్తుతో కూడిన ప్రజా తెలంగాణ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు అండగా నిలబడుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర పురోగతిని చూసి ఎంతో గర్విస్తున్నానని.. రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ తెలిపారు.



రాష్ట్ర ప్రజలకు రాష్ట్రపతి శుభాకాంక్షలు



దేశ ప్రగతిలో కీలక పాత్ర: ప్రధాని



తెలంగాణకు కాంగ్రెస్ భరోసా: మల్లికార్జున ఖర్గే

## యువతకు నైపుణ్యకల్పనే లక్ష్యం

"గత ఏప్రిల్‌లో నేను జపాన్‌ను సందర్శించినప్పుడు.. అక్కడి అభివృద్ధిని, మీ పనిని దగ్గరగా చూశాను. ఎకో టౌన్ మోడల్‌తో ఉన్న కిటాక్యుషూ నగరాన్ని చూసి చాలా ప్రేరణ పొందాను. హైదరాబాద్‌లోనూ అలాంటి నమూనాను అభివృద్ధి చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం జపాన్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలపై సంతకం చేసింది. ఈ ఒప్పందాలు సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ, సున్నా ఉద్గారాలు, పట్టణ ఆవిష్కరణల్లో సహకారానికి పునాది కానున్నాయి. కితాక్యూషూ నగర అభివృద్ధి తెలంగాణ రైజింగ్‌కు సరిపోయేలా ఉంది. మా విద్యార్థులు జపాన్ భాష నేర్చుకోవాలని, అక్కడి అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరుకుంటున్నారు. యువత ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషిచేస్తా. హైదరాబాద్, కితాక్యూషూ మధ్య విమాన కనెక్టివిటీ కోసం ప్రయత్నిస్తున్నాం" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో జపాన్ దేశ ఉన్నతాధికారులు, ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, సీఎస్ కె.రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






మొదటి పేజీ తరువాయి

## కాళేశ్వరంపై విచారణకు గడువు కోరడం వెనుక కేసీఆర్ భారీ వ్యూహం?

**ఆ ఇద్దరి తర్వాత వెళ్లాలనా?!..**

విచారణకు మరింత సమయం కావాలని కేసీఆర్ కోరడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిగా మారింది. నోటీసులు అందిన తర్వాత కేసీఆర్‌తో హరీశ్‌రావు వరుసగా భేటీలు కావడంపాటు విచారణకు హాజరవుతామనే మెసేజ్ ఇచ్చారు. కాళేశ్వరానికి సంబంధించి అన్ని వివరాలు పీసీ ఘోష్ ఎదుట ఉంచుతారని, ఇదే సమయంలో తమపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించేలా కాళేశ్వరం ప్రాజెక్టు విశిష్టతను చాటిచెప్పేలా హరీశ్‌రావు చేత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సైతం ఇప్పించబోతున్నారనే ప్రచారం జరిగింది. ఇంతలో చివరి నిమిషంలో కేసీఆర్ తన మనసు మార్చుకోవడం వెనుక పక్కా వ్యూహం ఉందనే వాదన ఒకటి తెరపైకి వస్తోంది. తొలుత ఫిక్స్ చేసిన షెడ్యూల్ ప్రకారం ముందు కేసీఆర్ విచారణకు హాజరుకావాల్సి ఉంటే ఆ తర్వాత ఈటల, హరీశ్ విచారణ ఎదుర్కోవాల్సి ఉంది. తొలుత తాను వెళ్లడం కంటే ముందు హరీశ్‌రావును విచారణకు పంపడం ద్వారా కమిషన్ విచారణ శైలి, ఏయే అంశాలపై దృష్టి పెట్టిందనేది ముందుగానే ఓ అంచనాకు రావచ్చనే వ్యూహంలో భాగంగానే గడువు కోరారా? అనే టాక్ వినిపిస్తోంది. మరోవైపు గతంలో విద్యుత్ కమిషన్ విషయంలో లేఖ ద్వారా తన అభిప్రాయాలను పంచుకున్నట్లు పీసీ ఘోష్ కమిషన్ విచారణను సైతం లేఖతోనే సరిపెట్టే ప్రయత్నమేమైనా చేస్తారా? అనేది వేచిచూడాలి.

**హరీశ్‌రావు పీపీటీ వాయిదా...**

కాళేశ్వరం అంశంలో బీఆర్‌ఎస్‌పై ప్రత్యర్థులు విమర్శలు గుప్పిస్తున్న నేపథ్యంలో కాళేశ్వరం విశిష్టత, ప్రాముఖ్యత వివరించేందుకు హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు సిద్ధమయ్యారు. ఇవాళ మధ్యాహ్నం తెలంగాణ భవన్‌లో ఈ పీపీటీ జరగాల్సి ఉండగా హరీశ్‌రావు తెలంగాణ భవన్‌కు వచ్చినప్పటికీ పీపీటీ మాత్రం నిర్వహించలేదు. ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనం ఏంటి? ఇందులో ప్రభుత్వం చేస్తున్న కుట్ర ఏంటో ప్రజలకు వివరిస్తామని బీఆర్‌ఎస్ ప్రకటించింది. కానీ అనూహ్యంగా కేసీఆర్ విచారణకు గడువు కోరడం, హరీశ్‌రావు పీపీటీని వాయిదా వేయడం చర్చగా మారింది. కేసీఆర్ విచారణకు గడువు కోరినంత మాత్రాన ప్రజల్లోకి తమ వాయిస్ తీసుకువెళ్లే అవకాశం ఉండే పీపీటీని ఎందుకు వాయిదా వేసుకోవాల్సి వచ్చిందనేది సొంత పార్టీలో చర్చనీయాశంగా మారింది.



మొదటి పేజీ తరువాయి

## ఈ నెల 4న కేంద్ర మంత్రివర్గ సమావేశం



ఆపరేషన్ సిందూర్‌లో భారత యుద్ధ విమానాలు ఎన్ని కూలిపోయాయో చెప్పాలని ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ కు సంబంధించి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశాన్ని తప్పుదారి పట్టిస్తోందని.. దీనిపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ బలంగా డిమాండ్ చేస్తోంది. తన వల్లే పాక్, భారత్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందంటూ అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ పదే పదే చెబుతుంటే.. దీనిపై ప్రధాని మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారో సమాధానం చెప్పాలని నిలదీస్తున్నారు. ఈ క్రమంలో జూన్ 4న భేటీ కాబోతున్న కేంద్ర కేబినెట్.. ప్రతిపక్షాల డిమాండ్లపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. పహల్గాం టెర్రరిస్ట్ ఎటాక్, ఆపరేషన్ సిందూర్ గురించి డిస్కస్ చేసేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలా వద్దా అనే దానిపై ఈ భేటీలో నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఈ ఏడాది చివర్లో జరగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల గురించి కూడా ఈ సమావేశంలో చర్చించనున్నట్లు టాక్.

మొదటి పేజీ తరువాయి

## భారత విమానయాన రంగంలో పెట్టుబడులకు అద్భుత అవకాశాలు: ప్రధాని మోదీ



**వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.**

ఈ కబురు,ఢిల్లీ: వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 42 ఏళ్ల తర్వాత దేశంలో జరుగుతున్న గ్లోబల్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ ఐఏటీఏ వార్షిక సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2030 నాటికి నిర్వహణ, మరమ్మతు, ఓవర్‌హాల్ (ఎంఆర్ఓ) సెగ్మెంట్ పరిమాణాన్ని 4 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రపంచ వాయు రవాణా పరిశ్రమలో భారత విమానయాన రంగం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ రంగంలో భారీ పెట్టుబడులకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. "ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ పౌర విమానయాన మార్కెట్ భారత్‌దే. భారత్‌ను ప్రపంచం కేవలం విమానయాన మార్కెట్‌గా మాత్రమే కాకుండా వాల్యూ చైన్ లీడర్‌గా చూడాలని కోరుకుంటున్నాం. మా దిశ సరైంది. మా వేగం సరైంది.. అందువల్ల మేం శరవేగంగా ముందుకు దూసుకెళ్లడాన్ని కొనసాగిస్తాం" అన్నారు. ప్రపంచ స్థాయి విమానాశ్రయాల్లో భారత్ పెట్టుబడులు పెడుతోందన్న ప్రధాని.. విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 162కి పెరిగిందన్నారు. ఉడాన్ పథకం విజయవంతం కావడం భారత పౌర విమానయాన రంగంలో ఒక సువర్ణాధ్యాయమని చెప్పారు.

# కొల్లూర్ ప్రభుత్వ భూమిలో ప్రైవేటు రోడ్డు..



కొల్లూర్ ప్రభుత్వ సర్వే నంబర్ 297 లో వేసిన రోడ్డు

**చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు**

ఈకబురు, పటాన్ చెరు : తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరులో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోతోంది. సర్వే నంబర్ 297 లోని ప్రభుత్వ భూమిలో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు దర్జాగా రోడ్డు వేస్తున్నారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో రాత్రికి రాత్రే రోడ్డు నిర్మాణం పూర్తయ్యింది. ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకుంటున్న రెవెన్యూ అధికారులు కొల్లూర్ సర్వే నంబర్ 297 వైపు ఎందుకు చూడడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పక్కనే ఉన్న పట్టా భూములను అదునుగా చేసుకొని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నారని వెంటనే వాటిని అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ సంగ్రామ్ రెడ్డిని వివరణ కోరగా కొల్లూర్ ప్రభుత్వ భూముల ఆక్రమణపై గతంలోనే పోలీసులు, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ స్థలాలోకి వస్తే తప్పక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సమగ్ర విచారణ జరిపి సర్వేయర్ నివేధిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.



కొల్లూర్ ప్రభుత్వ సర్వే నంబర్ 297 లో వేసిన రోడ్డు

# నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం

## తెలంగాణ రాష్ట్రం : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గంగాధర్ రెడ్డి



అమరవీరులకు నివాళులర్పిస్తున్న గంగాధర్ రెడ్డి

ఈకబురు, శేరిలింగంపల్లి : నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం తెలంగాణ రాష్ట్రమని, దశాబ్దాల పోరాటం అనంతరం తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కళ నెరవేరిందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే, పలు డివిజన్ల కార్పొరేటర్లు, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులకు నివాళులర్పించారు. ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది అమరుల త్యాగాల ఫలితంగానే ఈరోజు మన తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. వారి బలిదానాలను మనం ఎన్నటికీ మర్చిపోకూడదు అని ఉద్ఘాటించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరుల సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్..



**మద్యం బాటిళ్ల కోసం యువకుడితో గొడవ పడ్డ ముగ్గురు యువకులు యువకుడిపై కత్తితో దాడి చేసిన మైనర్ బాలుడు..**

ఈ-కబురు, శేరిలింగంపల్లి : సంచలనం సృష్టించిన మాదాపూర్ హత్య కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. తల్లి పుట్టిన రోజు నాడే యువకుడు హత్యకు గురైన ఘటనలో ఇద్దరు మైనర్లు, ఒ యువకుడిని మాదాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ మోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. మణికొండ ప్రాంతానికి చెందిన సురేష్, లక్ష్మీ దంపతులకు జయంత్‌గౌడ్(18) కుమారుడు ఉన్నాడు. జయంత్‌గౌడ్ పదవ తరగతి వరకు చదువుకొని ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాడు. గత నెల 30వ తేదిన జయంత్‌గౌడ్ తన తల్లి పుట్టిన రోజును పురస్కరించుకొని ఫ్రెండ్స్‌తో కలిసి ఇంట్లో కేక్ కట్ చేయించాడు. అనంతరం స్నేహితులతో కలిసి బైక్‌పై మాదాపూర్ అయ్యప్పసొసైటీ చేరకొని ఓ మద్యం దుకాణంలో మద్యం కొనుగోలు చేసి ఖానామేట్ యశోద ఆసుపత్రి వెనుక వైపు ఉన్న నిర్మానుష్య ప్రాంతంలో మరో 8 మంది స్నేహితులతో కలిసి మద్యం తాగుతున్నాడు. అర్ధరాత్రి దాటిన తర్వాత 1.30 గంటల సమయంలో ఎర్రగడ్డకు చెందిన ఈశ్వర్‌సింగ్(19), ఇద్దరు మైనర్ బాలురు(17) స్కూటీపై మూత్ర విసర్జన కోసం అక్కడికి వచ్చారు. మద్యం తాగుతున్న జయంత్‌గౌడ్ బృందం వద్దకు వచ్చి మద్యం బాటిళ్లు ఇవ్వాలని గొడవ పెట్టుకున్నారు. ఈ గొడవలో ఓ మైనర్ బాలుడు తన వద్ద ఉన్న కత్తితో జయంత్‌గౌడ్ పక్కటెమకలు, నడుము భాగంలో పొడిచి అక్కడి నుండి పారిపోయారు. తీవ్రంగా గాయపడ్డ జయంత్‌గౌడ్‌ను ఆసుపత్రి తరలిస్తుండగా అప్పటికే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న మాదాపూర్ పోలీసులు ఈశ్వర్‌సింగ్‌తో పాటు ఇద్దరు మైనర్ బాలురను సోమవారం అరెస్ట్ చేశారు. మైనర్లను జువైనల్ హోమ్‌కు తరలించి, ఈశ్వర్‌సింగ్ ను రిమాండ్‌కు పంపించారు. కాగా ఈ హత్య కేసులో పాల్గొన్న ఓ మైనర్ బాలుడిపై ఇప్పటికే పలు కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూభారతి

**నూతన రెవెన్యూ చట్టం భూభారతి అమలులో భాగంగా నేటి నుంచి రాష్ట్రమంతటా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.**

ఈ కబురు, హైదరాబాద్: నూతన రెవెన్యూ చట్టం భూభారతి అమలులో భాగంగా నేటి నుంచి రాష్ట్రమంతటా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూభారతిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంపై రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ అధికారులతో సోమవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ''గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో రైతుల ప్రమేయం లేకుండానే వారు భూసమస్యల్లో చిక్కుకున్నారు. రెవెన్యూ వ్యవస్థలో నాడు చోటుచేసుకున్న తప్పులను సరిచేసి భూ పరిపాలనను ప్రజల వద్దకే తీసుకెళ్తున్నాం. అందులో భాగంగా ఏప్రిల్ 14న సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా భూభారతిని ప్రారంభించాం. మొదట జిల్లాకో మండలంలో పైలట్ ప్రాజెక్టు కింద చట్టాన్ని అమలుచేశాం. నేటి నుంచి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన అన్ని మండలాల్లో 'ప్రజల వద్దకే రెవెన్యూ నినాదం'తో సదస్సులు నిర్వహిస్తాం. అన్ని రెవెన్యూ గ్రామాలకు తహసీల్దార్‌తో కూడిన బృందం వెళ్తుంది. ప్రజల నుంచి భూసమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, పరిష్కరిస్తుంది. పైలట్ మండలాల్లో 55 వేల దరఖాస్తులు వచ్చాయంటే క్షేత్రస్థాయిలో సమస్యల తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతోపాటు ఇప్పటివరకు 60% సమస్యలను పరిష్కరించాం. అధికంగా సాదాబైనామా దరఖాస్తులు ఉన్నాయి. భూ సమస్యలను కలెక్టర్లు మానవీయ కోణంలో పరిష్కరించాలి. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రత్యేక దృష్టి సారించాలి. ఇటీవల ఎంపిక చేసిన జీపీవోలకు త్వరలో నియామకపత్రాలను అందజేస్తాం. భూముల రిజిస్ట్రేషన్ సమయంలో డాక్యుమెంట్లతోపాటు సర్వే మ్యాపును జతపరిచే విధానాన్ని కొత్తచట్టంలో భాగంగా తీసుకొచ్చాం. దీనిలో భాగంగా కొలతలు, భూదస్త్రాల నిర్వహణ శాఖను బలోపేతం చేసేందుకు వచ్చే రెండు నెలల్లో మొదటి దశలో 6,000 మంది సర్వేయర్లను నియమిస్తాం'' అని వివరించారు. సమీక్షలో రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిత్తల్ తదితరులు పాల్గొన్నారు.



# భారత్, అమెరికాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి: పీయూష్ గోయల్

**భారత్, అమెరికాల మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు.**

ఈ కబురు: ఉక్కు, అల్యూమినియంపై 50 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటనపై అగ్రరాజ్యానికి, భారత్‌కు మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతున్నాయని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. ఈ ఒప్పందం విషయమై ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ చర్చల్లో పాల్గొన్న సమయంలోనూ మాట్లాడుకున్నారన్నారు. వాణిజ్యం విషయంలో రెండు దేశాలు కలిసి పనిచేయాలనే భావనతో ఉన్నాయన్నారు. ఈ సమస్యను ఇరుదేశాలు ద్వైపాక్షికంగా పరిష్కరించుకుంటాయని వెల్లడించారు.

ఇరుదేశాల మధ్య ప్రతిపాదిత మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపేందుకు అమెరికా అధికారుల బృందం ఈ వారం భారత్‌ను సందర్శించనుందని గోయల్ తెలిపారు. జూన్ చివరికి ఇరుదేశాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై అంగీకారం కుదిరే అవకాశం ఉందన్నారు. ఈవిషయంపై భారత వాణిజ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ గత నెలలో వాషింగ్టన్‌లో అధికారులతో ప్రతిపాదిత ఒప్పందంపై చర్చలు జరిపారని గోయల్ తెలిపారు. ప్రస్తుతం ఫ్రాన్స్‌లో అధికారిక పర్యటనలో ఉన్న గోయల్ ఆ దేశంతో వాణిజ్య, పెట్టుబడి సంబంధాలను పెంచుకోవడానికి అక్కడి నాయకులు, వ్యాపార ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు.

ప్రస్తుతం భారత్ నుంచి దిగుమతి అవుతున్న ఉక్కు, అల్యూమినియంపై ఉన్న 25 శాతం సుంకాలను జూన్ 4 నుంచి రెట్టింపు చేస్తామని ఇటీవల ట్రంప్ ప్రకటించారు. అయితే దీనివల్ల భారతీయ ఆటో మొబైల్‌భాగాల ఉత్పత్తుల ఎగుమతిదారులు, ఉక్కు పరిశ్రమల రంగంపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరించారు. దీంతో అగ్రరాజ్యానికి చెందిన కొన్నిరకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించనున్నామన్న విషయాన్ని భారత్ ప్రపంచ వ్యాణిజ్యసంస్థ దృష్టికి తీసుకువెళ్లింది. భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా.. అమెరికా వస్తువులకు ఇస్తున్న రాయితీలను నిలిపివేసి, దిగుమతి సుంకాలను పెంచనున్నట్లు దీనిలో వెల్లడించింది. ఈమేరకు ప్రపంచ వ్యాణిజ్య సంస్థ యూఎస్‌కు నోటీసులు పంపగా.. వాటిని అగ్రరాజ్యం తిరస్కరించింది.



# శాంతించని తుపాకీ: ప్రత్యర్థి దాడితో ఉలిక్కిపడ్డ రష్యా



మూడేళ్లుగా సాగుతున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు పడుతున్న అడుగులు తడబడుతున్నాయి. రష్యా, ఉక్రెయిన్ మధ్య తుర్కియేలో జరిగిన రెండో విడత చర్చలు ఫలితమివ్వలేదు.

ఇస్తాంబుల్, కీవ్, మాస్కో: మూడేళ్లుగా సాగుతున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు పడుతున్న అడుగులు తడబడుతున్నాయి. రష్యా, ఉక్రెయిన్ మధ్య తుర్కియేలో జరిగిన రెండో విడత చర్చలు ఫలితమివ్వలేదు. అంతకుముందు రోజే రష్యాపై ఉక్రెయిన్ భారీ దాడి చేసి వైమానిక స్థావరాలను ధ్వంసం చేయడంతో ఉద్రిక్తత మరింత పెరిగింది. దాని ప్రభావం చర్చలపై పడింది. ఇస్తాంబుల్‌లోని సిరగాన్ ప్యాలెస్‌లో తుర్కియే విదేశాంగశాఖ మంత్రి హకన్ ఫిదాన్ అధ్యక్షతన సోమవారం రష్యా, ఉక్రెయిన్ ప్రతినిధుల మధ్య చర్చలు జరిగాయి. కాల్పుల విరమణ షరతులపై వారు చర్చించారు. అవి ఫలితమిచ్చినట్లు ఏ వర్గమూ ప్రకటించలేదు. చర్చల్లో ఉక్రెయిన్ తరఫున రక్షణ మంత్రి రుస్తెం ఉమెరోవ్, రష్యా తరఫున పుతిన్ సలహాదారు వ్లాదిమిర్ మెడిన్‌స్కీ పాల్గొన్నారు. తొలి విడత చర్చలు మే 16న ఇస్తాంబుల్‌లోనే జరిగాయి. అందులో కాల్పుల విరమణ ఒప్పందం కుదరకపోయినా యుద్ధ ఖైదీల మార్పిడికి అంగీకారం కుదిరింది. సోమవారం నాటి చర్చల అనంతరం లిథువేనియాలో ఉన్న జెలెన్‌స్కీ స్పందించారు. మరింత మంది యుద్ధ ఖైదీల విడుదలకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రష్యాకు భారీ నష్టమే..

ఏడాదిన్నరగా ప్రణాళిక వేసి ఉక్రెయిన్ జరిపిన దాడుల్లో రష్యా భారీగానే నష్టపోయింది. 117 డ్రోన్లను ఉక్రెయిన్ వినియోగించింది. రష్యా వైమానిక బలంలో 34శాతాన్ని ధ్వంసం చేశామని జెలెన్‌స్కీ చెబుతున్నారు. చెక్క కంటెయినర్లలో రష్యాలోకి డ్రోన్లను తీసుకెళ్లిన ఉక్రెయిన్.. ఆ దేశ సెక్యూరిటీ సర్వీసెస్ కార్యాలయం సమీపంలో నుంచే వాటిని ప్రయోగించింది. యుద్ధం ప్రారంభమయ్యాక ఉక్రెయిన్ చేసిన ఈ అతిపెద్ద దాడికి రష్యా ప్రాధాన్యమివ్వలేదు. ఆదివారం రష్యా1 టీవీలో ఈ దాడుల గురించి కేవలం ఒక నిమిషమే వార్తలిచ్చారు. ఆ తరువాత ఉక్రెయిన్‌పై తాము చేసిన డ్రోన్ దాడుల గురించి కవరేజీ ఇచ్చారు. విజయం సాధించామన్న ధోరణిలో ఉక్రెయిన్ రష్యాలోని వైమానిక స్థావరాలపై దాడి ద్వారా విజయం సాధించామన్న ధోరణిలో ఉక్రెయిన్ ఉంది. ఆదివారం జరిగిన ఈ దాడిలో రష్యాకు చెందిన 41 యుద్ధ విమానాలు ధ్వంసమైన సంగతి తెలిసిందే. భౌగోళికంగా చూసుకుంటే ఇది అనూహ్య దాడి అని, రష్యా ఆర్కిటిక్ ప్రాంతంలోని సైబీరియాను లక్ష్యంగా చేసుకోగలిగామని, తమకు 7,000 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించామని ఉక్రెయిన్ అంటోంది. అయితే ఈ దాడులు రష్యా భూభాగంలో నుంచే జరిగాయి. రష్యా మిలిటరీకి ఇది అతిపెద్ద షాక్ అని దాడులకు ప్రణాళిక రచించిన ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీసెస్ చీఫ్ వసిల్ మాలియక్ పేర్కొన్నారు. ఇదో తెలివైన ఆపరేషన్ అని అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. రష్యా భూభాగంలోకి చొచ్చుకెళ్లి నిర్వహించిన డ్రోన్ల దాడిని ఆయన కొనియాడారు. ఎక్స్‌లో స్పందిస్తూ.. తమ సాయుధ దళాలు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించాయని తెలిపారు. రష్యాకు చెందిన 41 విమానాలను ధ్వంసం చేసిన ఈ దాడికి స్పైడర్ వెబ్‌గా పేరు పెట్టినట్లు వెల్లడించారు.

# ఐఐటీ జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో టాపర్స్ వీరే..

ఈ కబురు,కాన్పూర్: 202526 విద్యా సంవత్సరానికి సంబంధించి దేశంలోని 23 ఐఐటీల్లో ప్రవేశాలకు జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు సోమవారం(జూన్ 2వ తేదీ) విడదలయ్యాయి. మే 18వ తేదీన జరిగిన ఈ పరీక్షను ఒక లక్షా ఎనభై వేల నాలుగు వందల ఇరవై రెండు మంది రాయగా, యాభై నాలుగు వేల మూడు వందల డబ్బై ఎనిమిది అర్హత సాధించారు. ఈ పరీక్ష ఫలితాలను ఐఐటీ కాన్పూర్ విడుదల చేసింది. ఈ ఫలితాల్లో ఐఐటీ ఢిల్లీ జోన్ విద్యార్థి రజిత్ గుప్తా ఫస్ట్ ర్యాంకు సాధించారు. ఓపెన్ కేటగిరిలో కామన్ ర్యాంకు లిస్టులో రజిత్ గుప్తా 332 మార్కునులతో టాపర్‌గా నిలిచాడు. మొత్తంగా 360 మార్కులకు జరిగిన ఈ పరీక్షల్లో రజిత్ గుప్తా అత్యధికంగా 332 మార్కులు సాధించాడు.

ఆలిండియా మహిళా టాపర్ గా ఐఐటీ ఖరగ్‌పూర్ జోన్ విద్యార్థి దేవదత్ మాజీ నిలిచారు. ఐఐటీ హైదరాబాద్ జోన్ విద్యార్థి వంగాల అజయ్‌రెడ్డి ఈడబ్ల్యూఎస్ విభాగంలో ఆలిండియా టాపర్ గా నిలిచారు. ఐఐటీ హైదరాబాద్ విద్యార్థి జ్ఞాన రుత్విక్ సాయి ఓబీసీ ఎన్‌సీఎల్ విభాగంలో ఆలిండియా టాపర్‌గా నిలిచారు. ఇక కామన్ ర్యాంకు లిస్టులో ఐఐటీ హైదరాబాద్ జోన్ కు చెందిన ఆర్నవ్ సింగ్, వడ్లమూడి లోకేష్‌లు టాప్ 10లో నిలిచారు. ఆర్నవ్ సింగ్ తొమ్మిదో ర్యాంకు, లోకేష్ 10 ర్యాంకు సాధించారు.

ఐఐటీ జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 టాప్ 10 ర్యాంకర్లు వీరే(కామన్ ర్యాంక్ లిస్ట్)

రజిత్ గుప్తా (ఐఐటీ ఢిల్లీ)
సాక్షమ్ జిందాల్(ఐఐటీ ఢిల్లీ)
మజిద్ ముజాహిద్ హుస్సేన్(ఐఐటీ బొంబే)
పర్త్ మందార్ వర్తక్(ఐఐపీ బొంబే)
ఉజ్వల్ కేశరి(ఐఐటీ ఢిల్లీ)
అక్షత్ కుమార్ చౌరాసియా(ఐఐటీ కాన్పూర్)
సాహిల్ ముకేష్ డియో(ఐఐటీ బొంబే)
దేవేశ్ పంకజ్ భయా(ఐఐటీ ఢిల్లీ)
ఆర్నవ్ సింగ్( ఐఐటీ హైదరాబాద్)
వడ్లమూడి లోకేష్( ఐఐటీ హైదరాబాద్)

# వరుస ఎన్‌కౌంటర్ల ఎఫెక్ట్..

## లొంగిపోయిన 16 మంది మావోయిస్టులు



ఈ కబురు: దేశంలో మావోయిస్టుల నిర్మూలనకు కేంద్రం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' ఊహించని ఫలితాలు వస్తున్నాయి. తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని దట్టమైన అడవుల్లో భద్రతా దళాలు అడుగడుగునా గాలిస్తున్నాయి. అదేవిధంగా కర్రిగుట్టలు, నారాయణపూర్ జిల్లాలోని మాఢ్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్లలో పదుల సంఖ్యల మావోయిస్టులతో పాటు అగ్రనేతలు నంబాల కేశవ రావు లాంటి వారు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలోనే ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో కీలక పరిణామం చోటుచేసుకుంది. మొత్తం 16 మంది మావోయిస్టులు ఇవాళ మధ్యాహ్నం పోలీసుల ఎదుట లొంగిపోయారు. 'నియాద్ నెల్లానార్' పథకంలో భాగంగా ఆపరేషన్ చేయూత పేరుతో తక్షణ ఆర్థిక సాయం, జీవనోపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో మావోయిస్టులు లొంగిపోయినట్లుగా తెలుస్తోంది. సరెండర్ అయిన వారిలో మొత్తం ఆరు గురిపై రూ.25 లక్షల రివార్డులు ఉన్నాయని.. దీంతో స్థానిక కెర్లపెండ గ్రామం నక్సల్స్ రహిత గ్రామంగా మారిపోయిందని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.



# ఆర్‌బీఐ నిర్ణయంపై దృష్టి

ఎటువంటి ప్రధాన వార్తలూ కనిపించనందున స్టాక్ మార్కెట్లు ఈ వారం స్థిరీకరణకు గురయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఆర్‌బీఐ ఈ వారం నిర్వహించే ఎమ్‌పీసీ సమావేశంలో కీలక రేట్లను కోత వేస్తుందన్న అంచనాల ప్రభావం ఇప్పటికే కనిపించిందనీ అంటున్నారు.

ఎటువంటి ప్రధాన వార్తలూ కనిపించనందున స్టాక్ మార్కెట్లు ఈ వారం స్థిరీకరణకు గురయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఆర్‌బీఐ ఈ వారం నిర్వహించే ఎమ్‌పీసీ సమావేశంలో కీలక రేట్లను కోత వేస్తుందన్న అంచనాల ప్రభావం ఇప్పటికే కనిపించిందనీ అంటున్నారు. మరికొంత మంది మాత్రం రేట్ల కోత సానుకూలతలను తీసుకురావొచ్చని అభిప్రాయపడుతున్నారు. నిఫ్టీ50 ఈ వారం 24,40025,100 శ్రేణిలో కదలాడవచ్చని సాంకేతిక నిపుణుల అంచనాగా ఉంది. దాదాపు ఆర్థిక ఫలితాలు పూర్తి అయినందున ఇక జూన్ త్రైమాసిక ఫలితాల అంచనాలపై మదుపర్లు దృష్టి సారించొచ్చు. వివిధ రంగాలపై విశ్లేషకులు ఏమంటున్నారంటే.. శుక్రవారం ఆర్‌బీఐ ప్రకటించే విధాన నిర్ణయాలకు ముందు బ్యాంకు షేర్లపై విశ్లేషకులు బులిష్‌గానే ఉన్నారు. జీడీపీ అంచనాలకు మించి నమోదు కావడంతో బ్యాంకు షేర్లలో సానుకూలతలు కనిపించొచ్చు. బ్యాంక్ నిఫ్టీ 56,00053,500 శ్రేణిలో స్థిరీకరణకు గురికావొచ్చు. దేశీయ తయారీపై కేంద్రం దృష్టి సారించినందున యంత్రపరికరాల రంగంలోని రక్షణ కంపెనీలకు ఆర్డర్లు పెరగవచ్చు. అయితే ఆర్డర్ల అమలు కీలకం కానుంది. ఈ వారం పెద్దగా వార్తలేమీ లేనందు వల్ల రక్షణ షేర్లు నష్టపోయే అవకాశం ఉంది. చమురుగ్యాస్ కంపెనీల షేర్లు కొంత మేర విక్రయాల ఒత్తిడిని ఎదుర్కోవచ్చు. గత రెండు వారాల పాటు నష్టాలు ఎదుర్కొన్నప్పటికీ.. ఈ వారం కూడా ప్రతికూలతలే కనిపిస్తున్నాయి.

జూన్‌లో ఐటీ షేర్లు స్థిరీకరణకు గురికావొచ్చు. ఏప్రిల్‌జూన్ త్రైమాసిక పనితీరుపై ఐటీ కంపెనీల యాజమాన్యాలు వెల్లడించే ముందస్తు అంచనాల ఆధారంగా రెండో వారం నుంచి ఈ షేర్ల దిశపై స్పష్టత వస్తుంది.

మే నెల విక్రయ గణాంకాల ప్రభావం వాహన కంపెనీలపై కనిపించొచ్చు. అయితే పట్టణ మార్కెట్లో బలహీన గిరాకీ, ఎగుమతుల్లో మందగమన అవకాశాలు కలిసి ఈ రంగంపై అంచనాలను స్తబ్దుగా ఉంచుతున్నాయి.

మిశ్రమ ఫలితాలను ప్రకటించినప్పటికీ ఫార్మా కంపెనీల షేర్లు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా మార్జిన్ రికవరీ దిశగా వెళుతున్న కంపెనీలు సానుకూల సెంటిమెంటును తీసుకురావొచ్చు. దివీస్, పిరమాల్ ఫార్మా మార్జిన్లు 202526లో పెరగొచ్చని అంచనా ఉంది. లోహ కంపెనీల షేర్లు చాలా తక్కువ శ్రేణిలో కదలాడవచ్చు. జూన్ త్రైమాసికంలో అధిక ఉక్కు ధరల వల్ల మెరుగైన ఫలితాల అంచనాల కారణంగా దీర్ఘకాలంలో ఈ రంగంపై విశ్లేషకులు బులిష్‌గా ఉన్నారు. ఎఫ్ఎమ్‌సీజీ కంపెనీల షేర్లు పెద్దగా మార్పు లేకుండా చలించొచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో రికవరీ నెమ్మదిగా ఉన్నప్పటికీ.. అంచనాలను మించిన జీడీపీ గణాంకాలు కాస్త ఊరటనివ్వవచ్చు. టెలికాం షేర్లు స్థిరీకరణకు గురికావొచ్చు. పెద్దగా వార్తలేవీ లేనందున చాలా తక్కువ శ్రేణికి పరిమితం కావొచ్చు. వొడాఫోన్ ఐడియా ఫలితాల ప్రభావం కనిపించొచ్చు. ఎయిర్‌టెల్ రూ.1,8251,900 మధ్య చలించొచ్చు. సిమెంటు కంపెనీల షేర్లు సానుకూల ధోరణితో చాలా తక్కువ శ్రేణికి లోబడి కదలాడవచ్చు. ధరల పెంపు ఆశల మధ్య గిరాకీ కనిపించొచ్చు. అయితే అధిక విలువల కారణంగా లాభాలు పరిమితంగానే ఉండొచ్చు.





# రియల్టీలో రూ.700 కోట్లతో కొత్త ఏఐఎఫ్ ప్రారంభం

రియల్టీ మార్కెట్‌లో పెట్టుబడులు పెడుతున్న మీనాక్షి ఆల్టర్నేటివ్స్ (ఎంఆల్ట్స్) రూ.700 కోట్ల ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధి (ఏఐఎఫ్) 'మీనాక్షి రియల్ అసెట్స్ ఫండ్స్'ను ప్రారంభించినట్లు తెలిపింది. రియల్ ఎస్టేట్, క్లీన్ ఎనర్జీలో బలమైన పట్టున్న మీనాక్షి గ్రూప్‌నకు కొత్తగా ప్రారంభించిన ఫైనాన్షియల్ సర్వీసెస్ సబ్సిడరీగా ఈ ఫండ్ పెట్టుబడి వ్యూహాలు అందిస్తోందని, వినూత్న ఫైనాన్సింగ్ మోడళ్లను తీసుకువస్తుందని భావిస్తున్నారు. ఏఐఎఫ్ ద్వారా తాజాగా మీనాక్షి గ్రూప్ రూ.700 కోట్ల పెట్టుబడులు పెడుతుండడం దేశీయ వాణిజ్య, నివాస స్థిరాస్తి మార్కెట్‌పై పెరుగుతున్న నమ్మకాన్ని హైలైట్ చేస్తుంది. గత పదేళ్ల నుంచి ఏఐఎఫ్‌లు పట్టు సాధిస్తున్నాయి. ఇవి సంస్థాగత, అధిక నికర విలువ కలిగిన పెట్టుబడిదారులను సాంప్రదాయ పెట్టుబడి మార్గాలకు మించి వారి పోర్ట్‌ఫోలియోలను వైవిధ్యపరుస్తున్నాయి. మీనాక్షి రియల్ అసెట్స్ ఫండ్ దేశంలో అభివృద్ధి చెందుతున్న పట్టణ మౌలిక సదుపాయాలు, ఆర్థిక విస్తరణకు అనుగుణంగా నిర్మాణాత్మక పెట్టుబడి అవకాశాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కంపెనీ తెలిపింది. అందుకు స్థిరాస్తి రంగాన్ని ఎంచుకోవడం వృద్ధికి బాసటగా నిలుస్తుందని నమ్ముతుంది. ఈ ఫండ్ సెబీ ఆమోదించిన కేటగిరీ 2 ఏఐఎఫ్ డెట్, ఈక్విటీ పెట్టుబడులను సమతుల్యం చేస్తూ హైబ్రిడ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజీని అనుసరిస్తుంది. మొత్తం రూ.700 కోట్ల కార్పస్‌తో ఆరేళ్ల ఇన్వెస్ట్‌మెంట్ విభాగంలో రియల్ ఎస్టేట్ డీల్స్ ద్వారా రాబడులను ఆప్టిమైజ్ చేయడానికి ఈ ఫండ్ రూపొందించారు. రియల్టీ డెవలపర్లు, మార్కెట్ లీడర్లు, దేశంలోని మైక్రో మార్కెట్లలో కీలక సంస్థలకు మూలధనాన్ని కేటాయించడం ఈ ఫండ్ లక్ష్యం. మీనాక్షి ఆల్టర్నేట్స్ సీఈఓ మహేష్ కాట్రగడ్డ మాట్లాడుతూ ఏఐఎఫ్ లైసెన్స్ పొందడం తమ వృద్ధికి కీలకంగా మారిందని చెప్పారు. తమ బృందం భవిష్యత్తు అవకాశాలను పక్కాగా అంచనా వేస్తోందని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమ వద్ద మూడు సంభావ్య ఒప్పందాలున్నాయన్నారు. కొన్నేళ్లుగా మీనాక్షి గ్రూప్ స్థిరమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను నిర్మిస్తోంది. దీనిపనితీరు క్లీన్ ఎనర్జీ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ విభాగంగా మీనాక్షి ఆల్టర్నేటివ్స్‌ను రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్‌లో వ్యూహాత్మక పెట్టుబడిదారుగా నిలబెట్టినట్లు సంస్థ అధికారులు తెలిపారు.

# ఆర్‌బీఐ మరోసారి వడ్డీరేట్ల కోత?




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) త్వరలో జరగబోయే ద్రవ్య విధాన సమావేశంలో రెపో రేటును మరోసారి తగ్గించేలా నిర్ణయం తీసుకోబోతున్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి. గతంలో 25 బేసిస్ పాయింట్లు తగ్గించి ఆర్‌బీఐ వ్యవస్థలో లిక్విడిటీని పెంచింది. ఈసారి జూన్ 6న జరగబోయే ద్రవ్య విధాన సమావేశంలో రెపో రేటు 50 బేసిస్ పాయింట్లు కట్ చేసే అవకాశం ఉందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) తాజా నివేదికలో తెలిపింది. ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చేందుకు వ్యూహాత్మక ప్రయత్నంగా ఆర్‌బీఐ ఈ చర్యలు తీసుకుంటుందని భావిస్తోంది.

నివేదికలో ఎస్‌బీఐ గ్రూప్ చీఫ్ ఎకనమిక్ అడ్వైజర్ సౌమ్య కాంతి ఘోష్ తెలిపిన వివరాల ప్రకారం బ్యాంకింగ్ వ్యవస్థ ప్రస్తుతం మిగులు లిక్విడిటీ పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఆర్‌బీఐ ఇటీవల తీసుకున్న నిర్ణయంతో ఆర్థిక సంస్థలు సేవింగ్స్ ఖాతా వడ్డీ రేట్లను 2.70 శాతానికి తగ్గించాయి. 2025 ఫిబ్రవరి నుంచి ఫిక్స్డ్ డిపాజిట్ రేట్లు 3070 బేసిస్ పాయింట్లు తగ్గాయి. దాంతో బ్యాంకుల వద్ద లిక్విడిటీ పెరుగుతోంది. దీన్ని అప్పులు ఇచ్చేందుకు అవకాశంగా మలుచుకుంటున్నాయి.

జూన్ పాలసీ సమావేశంలో 50 బేసిస్ పాయింట్ల రేట్ కోత ఉంటుందని భావిస్తున్నామని ఎస్‌బీఐ తెలిపింది. ఈ ఏడాది చివరి నాటికి మొత్తం రేటు తగ్గింపు 100 బేసిస్ పాయింట్లకు చేరుకోవచ్చని అంచనా వేసింది. ద్రవ్యోల్బణం గణాంకాలు ఆర్‌బీఐ నిబంధనలమేరకే ఉన్నాయని తెలిపింది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) సాధారణం కంటే ఎక్కువ రుతుపవనాలు ఉంటాయని అంచనా వేయడంతో పంటల దిగుబడి, ముడి చమురు ధరలు తగ్గడం వంటి అంశాలను ఉటంకిస్తూ ఎస్‌బీఐ 2026 ఆర్థిక సంవత్సరానికి వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ద్రవ్యోల్బణ అంచనాను 3.5 శాతానికి తగ్గించింది. ఆర్థిక పనితీరు పరంగా చూస్తే 2025 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో భారత జీడీపీ 7.4%కు చేరింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో 8.4% నుంచి తగ్గింది.

# భారీగా పెరిగిన ఇన్ఫీ సీఈఓ వేతనం.. ఎంతంటే..



ప్రముఖ సాఫ్ట్‌వేర్ సేవల సంస్థ ఇన్ఫోసిస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(సీఈఓ) సలీల్ పరేఖ్ వార్షిక వేతనం 2025 ఆర్థిక సంవత్సరంలో 22 శాతం పెరిగినట్లు వార్షిక నివేదికలో తెలిపారు. దాంతో ఆయన వేతనం రూ.80.6 కోట్లకు చేరుకుందని కంపెనీ పేర్కొంది. ఆయన వేతనం పెరుగుదలకు ప్రధాన కారణం తనకు అనుసంధానించిన నియంత్రిత స్టాక్ యూనిట్లు (ఆర్ఎస్‌యూ), ఈక్విటీ విలువ పెరగడమేనని తెలిపింది. 2025 ఆర్థిక సంవత్సరంలో ఇన్ఫోసిస్‌కు పోటీగా ఉన్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), విప్రో వంటి కంపెనీ సీఈఓల వేతనం కంటే కూడా సలీల్ ప్యాకేజీ అధికంగా ఉండడం గమనార్హం. దేశంలో అతిపెద్ద సాఫ్ట్‌వేర్ ఎగుమతిదారుగా ఉన్న టీసీఎస్ సీఈఓ, ఎండీ కె.కృతివాసన్ వేతనం 2025 ఆర్థిక సంవత్సరంలో 4.6 శాతం పెరిగి రూ.26.5 కోట్లకు చేరుకుంది. విప్రో సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ పలియా వేతనం 10 శాతం పెరిగి 6.2 మిలియన్ డాలర్లకు లేదా సుమారు రూ.53.6 కోట్లకు చేరుకుంది. 2022 ఆర్థిక సంవత్సరంలో పరేఖ్ పారితోషికం రూ.71 కోట్ల నుంచి రూ.56 కోట్లకు తగ్గింది. సలీల్ పరేఖ్ స్టాక్ ఆప్షన్ల ద్వారా రూ.49.5 కోట్లు ఆర్జించగా, గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో రూ.39 కోట్లుగా ఉంది. బేస్ పే కింద రూ.7.5 కోట్లు, రిటైర్డ్ బెనిఫిట్స్ కింద రూ.50 లక్షలు పొందారు. 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.19.8 కోట్లుగా ఉన్న ఆయన వేరియబుల్ వేతనం 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.23.2 కోట్లకు పెరిగింది. కంపెనీ ఉద్యోగుల సగటు వేతనం రూ.10.72 లక్షలుగా ఉందని సంస్థ తెలిపింది. ఈ సందర్భంగా ఏఐ, క్లౌడ్, డేటా, డిజిటల్ రంగాల్లో ఇన్ఫోసిస్ అగ్రగామిగా ఉందని వాటాదారులకు రాసిన లేఖలో పరేఖ్ పేర్కొన్నారు. ఈ ఏడాదిలో కంపెనీ 15,000 మంది కాలేజీ గ్రాడ్యుయేట్లను రిక్రూట్ చేసుకుందని, ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి 3,20,000 మందికి పైగా ఉద్యోగులున్నట్లు తెలిపారు.

# భాగస్వామ్యాలకు ఎయిరిండియా ఎప్పుడూ సిద్ధమే!




**దేశీయ విమానయాన రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు చాలా మంది ఎయిరిండియాతో భాగస్వామ్యం కోసం ఆసక్తిగా ఉన్నారని సంస్థ ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ వెల్లడించారు.**

**ఢిల్లీ:** దేశీయ విమానయాన రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు చాలా మంది ఎయిరిండియాతో భాగస్వామ్యం కోసం ఆసక్తిగా ఉన్నారని సంస్థ ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ వెల్లడించారు. భాగస్వామ్యాలకు ఎయిరిండియా కూడా ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని తెలిపారు. ప్రయాణికుల, సరకు రవాణా విభాగాల్లో గణనీయ వృద్ధి సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎయిరిండియా మార్పు దిశగా అడుగులు వేస్తుండటంతో ప్రజలు సంస్థపై చాలా విశ్వాసంతో ఉన్నారని, విమానయానం కూడా మెరుగైన స్థితిలో ఉందని క్యాంప్‌బెల్ వెల్లడించారు. భారత దేశంలో పెట్టుబడులు పెట్టడానికి పెట్టుబడిదార్లు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

వచ్చే 20 ఏళ్లలో 2,500కు పైగా పౌర విమానాలు మన దేశంలో అవసరమవుతాయి. ఎయిరిండియా, ఇండిగో ఇటీవలి సంవత్సరాల్లో 1,000కి పైగా విమానాలకు ఆర్డర్లు ఇచ్చాయి. భారత దేశంలో విమానయాన సంస్థల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉందని విల్సన్ తెలిపారు.

పాకిస్థాన్‌లో ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడిన భారత్‌కు వ్యతిరేకంగా మాట్లాడిన తుర్కియేకు సంబంధించిన సాంకేతికతతో భారీ స్థాయిలో నిర్వహణ జరుగుతున్న పెద్ద విమానాలను ఇతర ఎంఆర్ఓ సంస్థలకు పంపాలని చూస్తున్నామని విల్సన్ వెల్లడించారు. సరఫరా వ్యవస్థల్లో నెలకొన్న సమస్యలతో ఎయిరిండియా తన 13 వారసత్వ ఏ321 సీఈఓ విమానాలను తిరిగి తీసుకురావాలనుకుంటోందని క్యాంప్‌బెల్ తెలిపారు. వీటిని గతంలో సర్వీసు నుంచి తొలగించాలని అనుకున్న సంగతి విదితమే. అయితే ఎయిర్‌లైన్ వారసత్వ బోయింగ్ 7878 విమానాల్లో తొలి విమానాన్ని జులైలో తిరిగి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. ఎయిరిండియా నెమ్మదిగా తన విమానాలు, నెట్‌వర్క్‌లను పెంచుకుంటోంది. ప్రస్తుతం 191 విమానాలను కలిగి ఉంది. ఇందులో 64 పెద్ద (వైడ్‌బాడీ) విమానాలు, 127 చిన్న (న్యారో బాడీ) విమానాలు ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం చివరకు, వైడ్‌బాడీ విమానాల్లో సుమారు 68 శాతం అప్‌గ్రేడ్ అవుతాయని, 2027 ఆఖరుకు పూర్తి విమానాలను నవీకరిస్తామని క్యాంప్‌బెల్ వివరించారు.

వైడ్‌బాడీ విభాగంలో ఎయిరిండియా వద్ద 6 ఏ350, 19 బి777300 ఈఆర్‌లు, 5 బి777200 ఎల్ఆర్‌లు, 7 బి7879లు, 27 బి7878లు ఉండగా, న్యారో బాడీ విభాగంలో 6 ఏ319లు, 94 ఏ320 నియోలు, 4 ఏ320 సీఈఓలు, 13 ఏ321 సీఈఓలు, 10 ఏ321 నియోలు ఉన్నాయి.

**దేశ జీడీపీకి రూ.4.55 లక్షల కోట్లు జత**

42 ఏళ్ల తర్వాత గ్లోబల్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ ఐఏటీఏ వార్షిక సాధారణ సమావేశం మన దేశంలో జరుగుతోంది. దేశీయ విమానయాన పరిశ్రమ ప్రత్యక్షంగా 3,69,700 మందికి ఉపాధి కల్పిస్తోందని ఐఏటీఏ తెలిపింది. అలాగే దేశ జీడీపీకి 5.6 బి.డాలర్ల (సుమారు రూ.48,000 కోట్ల)ను జత చేస్తోందన్నారు. పరోక్ష, ప్రేరేపిత, పర్యాటక ప్రభావాలను కూడా చేరిస్తే మొత్తం 77 లక్షల ఉద్యోగాలు ఈ రంగంలో ఉన్నాయని పేర్కొంది. జీడీపీకి 53.6 బి.డాలర్లు (సుమారు రూ.4.55 లక్షల కోట్లు మొత్తం జీడీపీలో 1.5%) జత అవుతుందని వివరించింది.

గల్ఫ్ విమానయాన సంస్థ ఎమిరేట్స్ అధ్యక్షుడు సర్ టిమ్ క్లార్క్ మాట్లాడుతూ, భారత విపణిలోకి ప్రవేశించేందుకు ఓపెన్ యాక్సెస్ ఉండాలని సూచించారు. ద్వైపాక్షిక విమాన ఫ్లైయింగ్ రైట్స్‌పై నిర్బంధ పద్ధతులు అర్థవంతం కాదన్నారు. ఎమిరేట్స్ విక్రయిస్తున్న ప్రతి సీటును 10 మంది కోరుకుంటున్నారని తెలిపారు. వచ్చే అక్టోబరు నాటికి భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించి తాము 40 ఏళ్లు పూర్తి చేసుకుంటామని వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న ద్వైపాక్షిక ఫ్లైయింగ్ రైట్స్ ప్రకారం, దుబాయ్ విమానయాన సంస్థలు ఎమిరేట్స్, ఫ్లైదుబాయ్‌లు వారానికి 65,000 సీట్లను మన దేశానికి నడపడానికి మాత్రమే అనుమతి ఉంది. అలాగే భారతీయ విమానయాన సంస్థలు కూడా ప్రతి వారం దుబాయికి 65,000 సీట్లను మాత్రమే నడపగలవు. ఎయిర్‌బస్ నుంచి మరో 30 వైడ్ బాడీ ఏ350 విమానాలకు ఆర్డరు ఇచ్చినట్లు ఇండిగో తెలిపింది.




# అందరిని మెప్పించేలా 'కుబేర' కొత్త సాంగ్



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, టాలీవుడ్ కింగ్ నాగార్జున హీరోలుగా నటించిన చిత్రం 'కుబేర'. తాజాగా ఈ మూవీ నుంచి రెండో సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ చిత్రంలో రష్మికా మందన్నా హీరోయిన్ గా నటించగా, బాలీవుడ్ నటుడు జిమ్ సర్భ్ మరో కీలక పాత్రలో నటిస్తున్నారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఎస్‌వీసీఎల్ఎల్‌పీ పతాకంపై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ నెల 20న కుబేర చిత్రం తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ సినిమాకు సంగీతం దేవి శ్రీ ప్రసాద్ అందించారు. తాజాగా విడుదలైన 'అనగనగా కథ' పాటను చంద్రబోస్ రచించారు. హైడ్ కార్తీ, కరీముల్లా ఆలపించారు.







# అనుష్క 'ఘాటి' రిలీజ్ ఎప్పుడంటే?

టాలీవుడ్ టాప్ హీరోయిన్ అనుష్క శెట్టి వెండితెరపై కనిపించి రెండేళ్లవుతోంది. ఈసారి ఆమె పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుంది. ఘాటి చిత్రం తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో విక్రమ్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను ఏప్రిల్ 18న రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ పలు కారణాల వల్ల సినిమా విడుదల ఆలస్యమైంది. దీంతో తాజాగా కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. జూలై 11న ప్రపంచవ్యాప్తంగా ఘాటి చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు అధికారిక పోస్టర్ రిలీజ్ చేశారు. అందులో అనుష్క, విక్రమ్ ప్రభు నదిలో సంచులు మోసుకుంటూ వెళుతున్నారు. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై వంశీ కృష్ణారెడ్డి, రాజీవ్ రెడ్డి నిర్మిస్తున్నారు. నాగవెల్లి విద్యాసాగర్ సంగీతం అందిస్తున్నాడు. ఘాటి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం , హిందీతో సహా పలు భాషల్లో విడుదల కానుంది. 'వేదం'తర్వాత అనుష్క శెట్టి, దర్శకుడు క్రిష్ కలిసిన చేస్తున్న రెండో చిత్రమిది. అనుష్క, క్రియేషన్స్‌తో నాలుగోసారి కలిసి వర్క్ చేయడం మరో విశేషం. అనుష్క ఈ సినిమాతో పాటు మలయాళంలో కథనార్: ద వైల్డ్ సోర్సరర్ చేస్తోంది. ఇవి కాకుండా మరో నాలుగైదు సినిమాలు కూడా చేస్తున్నట్లు తెలుస్తోంది. కానీ అవేవీ బయటకు చెప్పకుండా అభిమానులను సస్పెన్స్‌లో ఉంచుతోంది.

# హైదరాబాద్ ఇల్లు గిఫ్ట్.. ఆగ్రహంతో ఊగిపోయిన రకుల్ తండ్రి



సినిమా ఇండస్ట్రీలో కొత్త సినిమాల నుంచి మొదలుపెడితే సెలబ్రిటీల పర్సనల్ విషయాల వరకు అన్నింటిపైనా ఏదో ఒక రూమర్ వస్తూనే ఉంటుంది. కొందరు వాటిని లైట్ తీసుకుంటే మరికొందరేమో వాటిపై స్పందించి నిజానిజాలు ప్రేక్షకులకు తెలియజేస్తుంటారు. మరీ ముఖ్యంగా సెలబ్రిటీల రిలేషన్స్ గురించి ఎన్నో పుకార్లు వస్తుంటాయి. వారిచ్చిపుచ్చుకునే కానుకల గురించైతే చెప్పనక్కర్లేదు.

**హైదరాబాద్ ఇల్లు గిఫ్ట్?**

అలా హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ గురించి కూడా ఓ గాలి వార్త అప్పట్లో బాగా వైరల్ అయింది. హైదరాబాద్‌లో ఆమె ఉంటున్న ఇల్లు తను సంపాదించింది కాదని, ఎవరో రాజకీయ నాయకుడు ఆమెకు కానుకగా ఇచ్చాడన్నది సదరు వార్త సారాంశం. ఈ రూమర్ గురించి రకుల్ తాజాగా ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పందించింది. 'హైదరాబాద్‌లోని ఇల్లు ఎవరో నాకు గిఫ్ట్ ఇచ్చారన్న వార్త చూసి మా నాన్న చాలా ఆగ్రహానికి గురయ్యాడు.

**నా కష్టార్జితం..**

నిజానికి ఆ ఇంటికి సంబంధించి రిజిస్ట్రేషన్ పనులన్నీ నాన్నే స్వయంగా చూసుకున్నాడు. అలాంటిది ఆ ఇల్లు మా సొంతం కాదన్న వార్త చూడగానే భరించలేకపోయాడు. ఏంటిది? నువ్వు కష్టపడి సంపాదించిన సొమ్ముతో కొన్న ఇల్లు ఎవరో బహుమతిగా ఇచ్చారని ఎలా అంటారు? అని అగ్గి మీద గుగ్గిలమయ్యాడు. ఇలాంటి పనికిరాని పుకార్లకు మనం స్పందించాల్సిన అవసరం లేదని నచ్చజెప్పాను. నాన్నేమో.. రిప్లై ఇవ్వాల్సిందే అంటాడు. ఇలాంటి చెత్త రూమర్లను పట్టించుకోనక్కర్లేదని నాన్నను ఎలాగోలా సముదాయించాను' అని రకుల్ చెప్పుకొచ్చింది.

**సినిమా**

రకుల్ ప్రీత్.. 'కెరటం' సినిమాతో తెలుగులో తన ప్రయాణాన్ని ఆరంభించింది. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, పండగ చేస్కో, కిక్ 2, సరైనోడు, ధృవ, రారండోయ్ వేడుక చూద్దాం, నాన్నకు ప్రేమతో.., జయ జానకి నాయక, చెక్, ఇండియన్ 2 వంటి పలు సినిమాల్లో నటించింది. తెలుగులోనే కాకుండా తమిళ, కన్నడ, హిందీ భాషల్లోనూ యాక్ట్ చేసింది. ఈ మధ్యకాలంలో ఎక్కువగా బాలీవుడ్‌పైనే ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం ఇండియన్ 3, దేదే ప్యార్ దే 2 చిత్రాల్లో నటిస్తోంది.



# రజనీకాంత్ ఒడిలో బాలుడు.. ఏడేళ్ల నాటి స్టోరీ, అతను ఇప్పుడేం చేస్తున్నాడు..?

**సోషల్‌మీడియాలో కొద్దిరోజులుగా ఒక ఫోటో వైరల్ అవుతుంది. రజనీకాంత్ ఒడిలో ఒక బాలుడు కూర్చొని ఉన్న ఫోటో గురించి పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. అయితే, అది ఎంతవరకు నిజం అని చాలామంది తిరిగి ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు ఆ ఫోటో వెనుక దాగి ఉన్న అసలు కథ ఏంటో తెలుసుకుందాం.**

ఈ ఫోటో 2018 నాటిది. రజనీకాంత్ ఒడిలో కూర్చున్న ఆ బాలుడి పేరు మహమ్మద్ యాసిన్. ఏడేళ్ల వయసులో ఆ బాలుడు చేసిన పనితో తమిళనాడులో నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమయ్యాడు. ఈరోడ్‌లో ఉన్న తన పాఠశాల సమీపంలో యాసిన్‌కు రూ. 50 వేలు దొరికింది. ఇంటి నుంచి తన పాఠశాలకు వెళ్తున్నప్పుడు రోడ్డుపై స్పీడ్ బ్రేకర్ దగ్గర ఒక పర్సును చూశాడు. ఆ పర్సులో రూ.100, రూ.500 నోట్లు మొత్తం రూ.50,000 ఉన్నాయి. అప్పుడు ఆ బాలుడు నేరుగా తన స్కూల్ ప్రిన్సిపాల్ సాయంతో పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆ డబ్బును పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) 'శక్తి'కి ఇచ్చాడు. అప్పుడు ఆ పోలీస్ అధికారి ఆ పిల్లవాడిని ఈ డబ్బును నువ్వు ఎందుకు ఉంచుకోలేదు, మీ ప్రిన్సిపాల్‌కు చెప్పకుండా నువ్వే తీసుకోవచ్చు కదా అని అడిగారు. దానికి యాసిన్ తిరిగి ఇలా సమాధానం ఇచ్చాడు. 'ఈ డబ్బు ఎవరో కష్టపడి సంపాదించి ఉంటారు. ఈ డబ్బు నాది కాదు. అలాంటప్పుడు దానిని నా దగ్గర ఎలా ఉంచుకోగలను. ఈ డబ్బు ఎవరిదో వారికే ఇవ్వండి' అంటూ తిరిగి బదులిచ్చాడు. బాలుడి నిజాయితీని మెచ్చిన ఏస్పీ నీకు ఏదైనా కోరిక ఉంటే చెప్పు చేస్తానని మాట ఇచ్చారు. అప్పుడు వెంటనే ఆ బాలుడు నాకు సూపర్ స్టార్ రజనీకాంత్ అంటే చాలా ఇష్టం. ఆయన్ను కలవాలనే కోరిక ఉందని చెప్పాడు. దీంతో వెంటనే పోలీసులు జరిగిన విషయాన్ని రజనీకాంత్‌కు తెలిపారు. అందుకు స్పందించిన రజనీ.. యాసిన్‌తో పాటు తన కుటుంబ సభ్యులను కూడా తీసుకు రమ్మని తెలిపారు. రజనీకాంత్ ఆ పిల్లవాడి నిజాయితీని ప్రశంసించి, అతని చదువుకు స్పాన్సర్ చేస్తానని ప్రకటించారు. ఆపై యాసిన్, అతని కుటుంబాన్ని పోయెస్ గార్డెన్‌లోని తన నివాసానికి ఆహ్వానించి వారితో కలిసి భోజనం చేశారు. బాలుడికి సరైన దుస్తులు, కావాల్సిన బుక్స్ వంటివి తీసుకోవాలని అతని తల్లిదండ్రులకు రూ. 50వేలు రజనీ ఇచ్చారు. ఆపై యూసిన్ చదువులకు అయ్యే ఖర్చు తానే భరిస్తానని రజనీ మాట ఇచ్చారు. 'రూ.100 నోటు కోసం కూడా మోసం, దొంగతనం, హత్య చేసే ఈ కాలంలో, అతను (యాసిన్) ఇది నా డబ్బు కాదని చెప్పి దానిని అప్పగించాడు. నిజంగా ఎంత నిజాయితీ. ఇది గొప్ప గుణం' అంటూ యాసిన్‌ను రజనీకాంత్ మెచ్చుకున్నారు. ఆ బాలుడు ఈ ఏడాది 10వ తరగతి చదువుతున్నాడు.

# కోలీవుడ్ పాన్ ఇండియా మూవీ 'ఫ్రీడమ్' టీజర్




కోలివుడ్ నుంచి తెరకెక్కుతున్న పాన్ ఇండియా సినిమా 'ఫ్రీడమ్' నుంచి తాజాగా టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో శశికుమార్ , లిజోమోల్ జోస్ జోడీగా నటించారు. తాజాగా విడుదలైన తెలుగు టీజర్ ఆసక్తిగానే ఉంది. విజయ గణపతి పిక్చర్స్ బ్యానర్‌పై పాండియన్ పరశురామన్ దీనిని నిర్మిస్తున్నారు. సత్యశివ దర్శకత్వం వహిస్తున్నారు. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ మూవీ జులై 10న ప్రపంచవ్యాప్తంగా తమిళ్‌తో పాటు తెలుగు, కన్నడ, మలయాళంలో విడుదల కానుంది.



# కోహ్లీ కోసం టైటిల్ సాధించేందుకు ప్రయత్నిస్తాం: ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటీదార్





**ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్ మధ్య ఐపీఎల్ 2025 ఫైనల్ జరగనుంది. ఇరుజట్లు తొలి టైటిల్ సాధించాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతున్నాయి.**

రెండు నెలలకు పైగా హోరాహోరీగా సాగిన ఐపీఎల్ 2025 తుది దశకు వచ్చింది. రేపే (జూన్ 3) అహ్మదాబాద్ వేదికగా ఫైనల్ జరగనుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , పంజాబ్ కింగ్స్ టైటిల్ పోరులో తలపడనున్నాయి. ఇరు జట్ల మధ్య మ్యాచ్ హోరాహోరీగా సాగే అవకాశముంది. ఎందుకంటే ఈ రెండు జట్లు ఇప్పటివరకు ఒక్కసారి కూడా ఛాంపియన్‌గా నిలవలేదు. ఇప్పుడు ఆ కల సాకారం చేసుకునే అవకాశం రావడంతో ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోకూడదని భావిస్తున్నాయి. పైగా, ఈ రెండు టీమ్‌ల మధ్యే తొలి క్వాలిఫయర్ జరగ్గా.. పంజాబ్‌ను ఆర్సీబీ చిత్తు చేసి ఫైనల్ చేరింది. ఆ ఓటమికి ప్రతీకారం తీర్చుకుని టైటిల్ సాధించాలని పంజాబ్ ప్రణాళికలు రచిస్తోంది.

మరోవైపు, ఇప్పటికే మూడుసార్లు చేజారిన టైటిల్‌ను ఈ సారి ఎలాగైనా దక్కించుకోవాలని ఆర్సీబీ వ్యూహాలను సిద్ధం చేస్తోంది. ఈ మ్యాచ్‌కు ముందు బెంగళూరు కెప్టెన్ రజత్ పటీదార్ మాట్లాడాడు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ పై ప్రశంసలు కురిపించాడు. 'కోహ్లీ కొన్నేళ్లుగా టీమ్ఇండియా, ఆర్సీబీకి ఎంతో సేవ చేశాడు. ఫైనల్ మ్యాచ్‌లో గెలవడం చాలా ముఖ్యం. కోహ్లీ కోసం, ముఖ్యంగా అతడి అభిమానుల కోసం ఫైనల్‌లో గెలవడానికి ప్రయత్నిస్తాం' అని పటీదార్ పేర్కొన్నాడు. ఈ సీజన్‌లో విరాట్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. 14 మ్యాచ్‌ల్లో 614 రన్స్ చేశాడు. ఈ ఏడాది బెంగళూరు తరఫున అత్యధిక పరుగులు చేసింది కోహ్లీనే.

కీలక ఆటగాడు టిమ్ డేవిడ్ ఫైనల్ మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడో లేదో అనే దానిపై పటీదార్ అప్‌డేట్ ఇచ్చాడు. సోమవారం రాత్రి వైద్యులు అతడిని పరీక్షిస్తారని, ఆ తర్వాతే అతడు ఆడాలా? వద్దా అని నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నాడు. 'ఫైనల్‌లో ఆర్సీబీ లాంటి జట్టుకు నాయకత్వం వహిస్తున్నప్పుడు సహజంగానే ఎన్నో అంచనాలుంటాయి. కానీ, నేను ఎల్లప్పుడూ నా నియంత్రణలో ఉన్న వాటిపై దృష్టి సారిస్తాను. వర్తమానంలో ఉండటానికి ప్రయత్నిస్తాను. ఈ కెప్టెన్సీ ప్రయాణం నాకు గొప్ప అనుభవం. కొంతమంది అత్యుత్తమ కెప్టెన్‌లు, విదేశీ ఆటగాళ్లతో కలిసి ఆడటం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ప్రశాంతమైన, సురక్షితమైన జట్టు వాతావరణాన్ని సృష్టించడంపై దృష్టి సారించాను. మా జట్టులో దేశవాళీ ప్లేయర్స్‌తోపాటు అంతర్జాతీయ ఆటగాళ్లు ఆత్మవిశ్వాసంతో ఉంటారు. మేం ఈ దశలో ఫైనల్ గురించి ఎక్కువగా ఆలోచించడం లేదు. మా అత్యుత్తమ క్రికెట్ ఆడతాం. ఫైనల్‌లో శ్రేయస్‌ని మళ్లీ ఎదుర్కోవడం యాదృచ్ఛికం. కానీ ఈ సవాలు కొత్తది. మేము దానికి సిద్ధంగా ఉన్నాం' అని పటీదార్ వివరించాడు.



# అనుష్క శర్మతో డేటింగ్‌లో ఉన్నప్పుడు ఒత్తిడికి గురయ్యా!: విరాట్ కోహ్లీ

విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ కలిసి ఓ నూతన వాణిజ్య ప్రకటనలో నటించారు. గతంలో అనుష్క శర్మతో డేటింగ్ సందర్భంగా తాను ఒత్తిడికి గురయ్యా అని కోహ్లీ ఆ యాడ్‌లో అంటాడు.విరాట్ కోహ్లీ , అనుష్క శర్మ కలిసి ఓ వాణిజ్య ప్రకటనలో నటించారు. మూడు నిముషాల 40 సెకన్లపాటు సాగే ఈ ప్రకటన విరుష్క జోడీ దుబాయిలోని ఓ భవంతి మీద ఉన్న స్విమ్మింగ్ పూల్‌లో సేద తీరడంతో ప్రారంభమవుతుంది.అప్పుడు అనుష్క శర్మ దుబాయి స్కైలైన్‌ను చూస్తూ.. 'ఈ దృశ్యం చాలా అందంగా ఉంది' అంటారు. విరాట్, అనుష్కల రోజువారీ కార్యకలాపాలు విలాసవంతమైన భోజనం, బీచ్‌లో పారాగ్లైడింగ్‌తో సాగుతాయి. ఇలాంటి సాహసాల తర్వాత కూడా వారు చాలా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఇతర అతిథులతో కలిసి నృత్యం చేస్తూ గడుపుతారు.

ఈ సమయంలో వీరు తమకు సమీపంలో ఉన్న మరో జంటను చూస్తారు. వారి రిలేషన్ షిప్ గురించి అంచనాలు వేస్తుంటారు. ఆ సమయంలో ఆ జోడీలోని అబ్బాయి కాస్త ఆందోళనగా ఉన్నట్లు కనిపిస్తాడు. అప్పుడు కోహ్లీ తన గతాన్ని నెమరు వేసుకుంటాడు. 'అతడు ఒత్తిడిలో ఉన్నాడు. అప్పట్లో నేను కూడా ఇలానే ఆందోళనకు గురయ్యా' అని అంటాడు. అనంతరం కోహ్లీ, అనుష్క ఎడారిలో డిన్నర్ చేస్తారు. రాత్రి క్యాంపింగ్ ఫైర్ వేసుకుంటారు. ఆ తర్వాతి హాలిడే గురించి వారు వేసుకునే ప్లానింగ్‌తో ఆ యాడ్ ముగుస్తుంది.

గతంలో విరాట్ కోహ్లీ, ఒక ఇంటర్వ్యూలో తన జీవితాన్ని అనుష్క శర్మ ఎలా ప్రభావితం చేసిందో వివరించాడు. 'ఆమె నా జీవితంలో కొత్త ఉత్సాహాన్ని తీసుకు వచ్చింది. ఆమెను కలుసుకోకముందు నేను పరిపూర్ణ వ్యక్తిని కాదు. మంచి మనిషిగా మారడంలో ఆమె నాకు ప్రేరణ ఇచ్చింది. నాకు తెలిసిన అత్యంత అద్భుతమైన మహిళతో జీవితం గడపడాన్ని నా అదృష్టంగా భావిస్తున్నా. మేం ప్రతిరోజూ ఒకరిని ఒకరు ప్రేమించుకున్నాం. మా అనుబంధం చుట్టూ ఎప్పుడూ ప్రేమతో ఉండేది' అని విరాట్ కోహ్లీ ఆ ముఖాముఖిలో చెప్పాడు.

విరుష్క (విరాట్‌కోహ్లీ, అనుష్క శర్మ) జంట.. ఇటలీలో 2017లో వివాహం చేసుకుంది. ఈ జంటకు వామిక, అకాయ్‌లు జన్మించారు. అనుష్క శర్మ చివరిసారిగా 'ఖాలా' చిత్రంలో అతిథి పాత్రలో కనిపించింది. దీనికి ముందు, ఆమె 2018లో షారుఖ్ ఖాన్, కత్రినా కైఫ్‌లతో కలిసి 'జీరో' చిత్రంలో కనిపించింది. ఆమె భారత మహిళా క్రికెటర్ జులెన్ గోస్వామి జీవితం ఆధారంగా నిర్మించిన 'చక్దా ఎక్స్‌ప్రెస్'లో నటించింది. కానీ ఈ చిత్రం విడుదల తేదీ ఇంకా ఖరారు కాలేదు.



## 33 ఏళ్లకే అంతర్జాతీయ క్రికెట్‌కు

# హెన్రిచ్ క్లాసెన్ రిటైర్మెంట్

**సౌతాఫ్రికా స్టార్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు.**

సౌతాఫ్రికా స్టార్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ షాకింగ్ నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రకటించాడు. క్లాసెన్ వయసు ప్రస్తుతం 33 ఏళ్ల 307 రోజులు మాత్రమే. సౌతాఫ్రికాకు ఆడటం తనకు దక్కిన గొప్ప గౌరవమని పేర్కొన్నాడు. ఇన్నాళ్లు తనకు మద్దతుగా నిలిచిన సహచరులతోపాటు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పడంతో ఇకపై కుటుంబంతో మరింత ఎక్కువ సమయం గడుపుతానని పేర్కొన్నాడు. క్లాసెన్ సౌతాఫ్రికా తరఫున నాలుగు టెస్టులు ఆడి 104 పరుగులు, 60 వన్డేల్లో 2141 రన్స్, 58 టీ20లు ఆడి 1000 పరుగులు చేశాడు. క్లాసెన్ ఇటీవల ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ తరఫున ఆడాడు. ఇవాళే ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ మ్యాక్స్‌వెల్ కూడా వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే.



# 2025 మహిళల వన్డే ప్రపంచ కప్ వేదికలు ఖరారు.. భారత్ తొలి మ్యాచ్ ఎప్పుడంటే?

**ఈ ఏడాది భారత్, శ్రీలంక వేదికగా మహిళల వన్డే ప్రపంచ కప్ జరగనుంది. ఈ టోర్నీకి సంబంధించిన కీలక అప్‌డేట్ వచ్చింది.**

ఈ ఏడాది భారత్, శ్రీలంక వేదికగా మహిళల వన్డే ప్రపంచ కప్ 13వ ఎడిషన్ జరగనున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మెగా టోర్నీకి సంబంధించిన కీలక అప్‌డేట్ వచ్చింది. మ్యాచ్‌ల వేదికలు, తేదీలు ఖరారు చేస్తూ ఐసీసీ ప్రకటన విడుదల చేసింది. సెప్టెంబరు 30 నుంచి నవంబర్ 2 వరకు ఐదు వేదికల్లో ఈ టోర్నీ జరగనుంది. చిన్నస్వామి స్టేడియం (బెంగళూరు), ఏసీఏ స్టేడియం (గువాహటి), హోల్కర్ స్టేడియం (ఇండోర్), ఏసీఏ వీడీసీఏ స్టేడియం (విశాఖపట్నం), ఆర్. ప్రేమదాస స్టేడియం (కొలంబో) మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి.

సెప్టెంబరు 30న బెంగళూరు వేదికగా భారత్ తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌తోనే టోర్నీ ప్రారంభంకానుంది. అయితే, ప్రత్యర్థి ఎవరనేది ఇంకా ఖరారు కాలేదు. అక్టోబర్ 29న తొలి సెమీ ఫైనల్ గువాహటి లేదా కొలంబోలో జరగనుంది. రెండో సెమీ ఫైనల్ అక్టోబర్ 30న బెంగళూరులో నిర్వహించనున్నారు. నవంబర్ 2న జరిగే ఫైనల్‌కు బెంగళూరు లేదా కొలంబో ఆతిథ్యమివ్వనుంది. అయితే, మ్యాచ్‌లకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ విడుదల కాలేదు. ఈ టోర్నీలో భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా, న్యూజిలాండ్, శ్రీలంక, బంగ్లాదేశ్, శ్రీలంక పోటీపడతాయి.

# ఐపీఎల్ 2025 ఫైనల్‌కు వర్షం ముప్పు! మళ్లీ ఆ సీన్ రిపీట్

**ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్ మధ్య జరగనున్న ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌కు వరుణుడి ముప్పు పొంచి ఉంది.**

ఐపీఎల్ 2025 సీజన్ ముగింపు దశకు వచ్చేసింది. జూన్ 3న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , పంజాబ్ కింగ్స్ తలపడనున్నాయి. ఈ రెండు జట్లు ఇప్పటివరకు టైటిల్స్ గెలవలేదు. కాబట్టి.. ఈ సారి కొత్త ఛాంపియన్‌ను చూడబోతున్నాం. ఇదిలా ఉంటే.. ఈ కీలక మ్యాచ్‌కు వరుణుడు ఆటంకం కలిగించే అవకాశముందని అహ్మదాబాద్ వాతావరణ శాఖ చెబుతోంది. ''రోజంతా (మంగళవారం) ఆకాశం మేఘావృతమై ఉండే అవకాశం ఉంది. అహ్మదాబాద్, సమీప ప్రాంతాలలో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్సుంది. ఉష్ణోగ్రత దాదాపు 37 డిగ్రీలు ఉండొచ్చు' అని అహ్మదాబాద్ వాతావరణ శాఖ డైరెక్టర్ అరుణ్‌కుమార్ దాసనే పేర్కొన్నారు.

**రిజర్వ్ డే ఉందా?**

వాస్తవానికి ఈ సారి ఫైనల్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో నిర్వహించాల్సింది. అయితే, వర్షాకాలం ప్రారంభమవడంతో కోల్‌కతాలో భారీ వర్షాలు కురుస్తుండటంతో ఫైనల్ వేదికను అహ్మదాబాద్‌కు మార్చారు. అయితే, ఇక్కడ కూడా వరుణుడి గండం తప్పట్లేదు. పంజాబ్, ముంబయి మధ్య క్వాలిఫయర్2 వర్షం కారణంగా దాదాపు రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది. ఫైనల్ మ్యాచ్ కూడా వర్షం ఆటంకం కలిగించే అవకాశం ఉండటంతో అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. అయితే, ఫైనల్ మ్యాచ్‌కు రిజర్వ్ డే ఉంది. ఒకవేళ మంగళవారం భారీ వర్షం కురిసి ఆట సాధ్యం కాకపోతే మరుసటి రోజు (జూన్ 4న) మ్యాచ్‌ను నిర్వహిస్తారు. ఒకవేళ రిజర్వ్ డే రోజు కూడా వర్షం వల్ల మ్యాచ్ జరగకపోతే లీగ్ స్టేజ్‌లో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జట్టును ఛాంపియన్‌గా ప్రకటిస్తారు.

**అప్పుడు అహ్మదాబాద్‌లోనే**

2023 సీజన్ ఫైనల్‌కు అహ్మదాబాద్ ఆతిథ్యమిచ్చింది. అప్పుడు గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఫైనల్ ఆడాయి. ఈ మ్యాచ్‌కు వరుణుడు తీవ్ర ఆటంకం కలిగించాడు. షెడ్యూల్ ప్రకారం మే 28న మ్యాచ్ జరగాల్సింది. కానీ, భారీ వర్షం కురవడంతో ఒక్క బంతి పడకుండా ఆటను రద్దు చేశారు. దీంతో మ్యాచ్ రిజర్వ్ డేకు వెళ్లింది. అప్పుడు కూడా పలుమార్లు ఆటకు వర్షం అంతరాయం కలిగించింది. తొలుత గుజరాత్ 214/4 స్కోరు చేసింది. తర్వాత భారీ వర్షం కురవడం వల్ల చెన్నై ఇన్నింగ్స్‌ను 15 ఓవర్లకు కుదించారు. డక్‌వర్త్ లూయిస్ 171 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో టార్గెట్‌ని సీఎస్కే 5 వికెట్లు కోల్పోయి చివరి బంతికి ఛేదించి ఐదోసారి ఛాంపియన్‌గా అవతరించింది. అయితే, ఈ సారి వరుణుడు కరుణించాలని, మ్యాచ్ రిజర్వ్ డే వరకు వెళ్లొద్దని అభిమానులు కోరుకుంటున్నారు.

